

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 06 సెప్టెంబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 206



చదువునేర్పే గురువులకు

## అవమానాలా?

- జాతీయ గురుపూజోత్సవం రోజున ఇంత గౌరవం?
- సర్వేపల్లి చిత్రపటం వద్ద చంద్రబాబు నివాళులు

5

జాతీయం



విశ్వాస పరీక్షలో నెగ్గిన

## సోరెన్ ప్రభుత్వం

6

అంతర్జాతీయం



## బ్రిటన్ ప్రధానిగా లిజ్ ట్రస్

7

మిస్టర్ డీజీపీ...


# మీకళ్లు పీకేసినా ఇలాగే చెబుతారా?



4

- కన్నుపోగొడితే ఎమోషనల్ జరిగిందని మాట్లాడతారా?
- ఎంతమందిని కొడతారు... ఎన్నికళ్లు పొడుస్తారు?
- రౌడీయిజంతో ఎంతోకాలం రాజకీయం చేయలేరు
- విజయవాడలో మళ్లీ పేట్రేగిపోతున్న రౌడీమూకలు
- నిప్పులుచెరిగిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు
- ఇలాంటి మరో ఘటన జరిగితే తీవ్ర పరిణామాలు
- పట్టాభి ఇంటిపై దాడిరోజే చర్యలు తీసుకుంటే ఇలా జరిగేదా?
- మేం ప్రజలకోసం పోరాడుతున్నాం... మా గొంతు నొక్కలేరు
- అధికారంలోకి వచ్చాక కొమ్ములు విరుస్తాం...జాగ్రత్త
- గాంధీ కుటుంబానికి అండగా ఉంటామని చంద్రన్న భరోసా


## ఇంకా ఎంతకాలం స్టిక్కర్ల బతుకు జగన్‌రెడ్డీ?



- సింహభాగం సంగం బ్యారేజి పనులు చేసింది ఎవరు?
- చంద్రబాబు హయాంలోనే 80శాతం పనులు
- మూడేళ్లలో చేసింది 10శాతం పనులు మాత్రమే
- ఇంకా 10శాతం మిగిలి ఉండగానే ఓపెనింగ్
- అంతా తానే చేసినట్లుగా జగన్‌రెడ్డి కలరింగ్

5

# మహాపురుషుడి మైలురాళ్లు



## బ్రహ్మంసాగర్

కడప జిల్లాకు 17.7 టి.ఎమ్.సి.ల
ద్వారా 1.5 లక్షల ఎకరాలకు సాగునీరు
అందించాలనే ఉద్దేశంతో 1983లో
బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకు పునాదులు
వేసిన రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## త్రాగునీటి సమస్య పరిష్కారం

శాసనసభ్యునిగా
కేంద్ర ప్రభుత్వ సహకారంతో
64 గ్రామాలకు రక్షిత
మంచినీటి పథకం
మంజూరు చేయించి కుప్పం
త్రాగునీటి సమస్య తీర్చారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## కుక్క కాటు Vs చెప్పు దెబ్బ

**కుక్క కాటు**

1. మద్యం కంపెనీలన్నీ టీడీపీవారివే
2. మద్యం వినియోగదారులు తగ్గారు
3. మద్యం రేట్లు షాక్ కొట్టేలా ఉండటంతో వినియోగం తగ్గింది.
4. బెల్ట్ షాపులు లేకుండా చేస్తాం
5. మద్యం నిషేధం అమలుచేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగం (ఎన్నికల సమయంలో జగన్)

**చెప్పు దెబ్బ**

- మద్యం డిస్టిలరీలను హస్తగతం చేసుకొని కల్తీమద్యం తయారుచేస్తున్నది జె-గ్యాంగే. విజయసాయిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి, మిధున్ రెడ్డి నేతృత్వంలోనే డిస్టిలరీల్లో చీప్ లిక్కర్ తయారవుతోంది. అధికారం మీ చేతిలోనే ఉంది. ఎదురుదాడి దేనికి? చేతగాని మాటలు దేనికి?
- మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు తీసేసి గూగుల్ పే, ఫోన్ పే వంటి డిజిటల్ చెల్లింపులు అనుమతిస్తే అసలురంగు బయటపడుతుంది. నాటు సారా అమ్మకాలు, అనధికార మద్యం అమ్మకాలు లెక్కకడితే అసలు బండారం బట్టబయలవుతుంది. మద్యం వినియోగం తగ్గిందనేది అబద్ధం.
- మద్యం రేట్లు భారీగా పెంచడం వల్ల వచ్చే కమిషన్లతో తాడేపల్లి ప్యాలెస్ లో వైఎస్ భారతి గల్లాపెట్టె గలగల లాడుతోంది. ఇప్పటికే నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా రూ.15వేల కోట్ల కమిషన్లు దండుకున్నారు. జలగల్లా పేదల రక్తాన్ని పీలుస్తున్నారు.
- వైసిపి నేతలే ఊరికో సారాబట్టీ ప్రారంభించి అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు. కల్తీమద్యంవల్ల ఇప్పటివరకు సుమారు 5వేల ప్రాణాలు గాలిలో కలిసిపోయి మహిళల మాంగల్యాలు మంటగలిశాయి.
- ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని జనం ముందుకు వచ్చి ఓట్లు అడుగుతారు?

## పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి ?

**84** 95% హామీల అమలు అంటే ఇదేనా?

తేది : 21-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి
హామీ : థర్మల్ ప్లాంట్ జీవో 1108 రద్దు చేస్తా



సహకార రంగంలోని చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని భరోసా

ఉద్యోగాల విప్లవం హామీతో నిరుద్యోగుల హర్షం

**నేడు**

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు - జీవో రద్దు ఊసే లేదు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# మిస్టర్ డీజీపీ...
# మీ కళ్లు పీకేసినా ఇలాగే మాట్లాడతారా?



- కన్నుపోగొడితే ఎమోషనల్ జరిగిందని మాట్లాడతారా?
- ఇలాంటి మరో ఘటన జరిగితే తీవ్ర పరిణామాలు
- ఎంతమందిని కొడతారు... ఎన్నికళ్లు పొడుస్తారు?
- పట్టాభి ఇంటిపై దాడిరోజే చర్యలు తీసుకుంటే ఇలా జరిగేదా?
- రౌడీయిజంతో ఎంతోకాలం రాజకీయం చేయలేరు
- మేం ప్రజలకోసం పోరాడుతున్నాం... మా గొంతు నొక్కలేరు
- విజయవాడలో మళ్లీ పేట్రేగిపోతున్న రౌడీ మూకలు
- అధికారంలోకి వచ్చాక కొమ్ములు విరుస్తాం... జాగ్రత్త
- నిప్పులు చెరిగిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు
- గాంధీ కుటుంబానికి అండగా ఉంటామని చంద్రన్న భరోసా

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)

"మిస్టర్ డీజీపీ ఏమిటీ బాధ్యతారాహిత్యమైన మాటలు... విజయవాడలో నిన్న మీ పోలీసు కమిషనర్ క్షణికావేశంలో ఎవరో కొట్టడంతో కన్నుపోయిందని సింపుల్ గా చెబుతున్నారు... మీ కళ్లు పీకేసినా ఇలాగే మాట్లాడతారా? మీ కుటుంబ సభ్యులకు జరిగితే ఇలాగే ఉదాసీనంగా ఉంటారా...? వైసీపీ మూకల మారణాయుధాలతో మూకుమ్మడిగా దాడిచేస్తే ఒకవైపు హెవీ బ్లీడింగ్‌తో రెటీనా దెబ్బతిని గాంధీ కన్నుపోతే ఏదో ఎమోషనల్‌గా జరిగిందంటూ రౌడీలకు కొమ్ముకాస్తారా? ఇదేనా మీ పోలీసింగ్? ఇంతటి తీవ్రమైన చర్యకు పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసుపెట్టి లోపల వేయాల్సింది పోయి నిందితులకు కొమ్ముకాస్తారా?" అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైకాపా నేతల దాడిలో తీవ్రంగా గాయపడిన విజయవాడ టీడీపీనేత చెన్నుపాటి గాంధీని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.


గాంధీపై వైసీపీ మూకలు దాడిచేసిన విధానం, ఆయన కన్నుపోయిన విషయం తెలుసుకున్న చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహోదగ్రులయ్యారు. మరోమారు ఇలా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటూ డీజీపీ, రాష్ట్ర పోలీసులను గట్టి స్వరంతో హెచ్చరించారు. గాంధీపై దాడిచేసిన నిందితులకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండదండలు ఉన్నాయని ఆరోపించారు. నీకంటే రౌడీయిజాన్ని నమ్ముకున్నారు.. రౌడీయిజాన్ని నమ్ముకున్నవాళ్లు ఎవరూ బాగుపడలేదు.. ఎవరు హత్యలు చేస్తారో, ఎవరు రౌడీయిజంతో రాజకీయం చేయదలచుకుంటున్నారో టీడీపీ అధికారంలోకి వచ్చాక వారి చర్యలపై పోస్ట్ మార్టమ్ తప్పదు...హత్యా రాజకీయాలను టీడీపీ సహించబోదని హెచ్చరించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి సీఎం అయ్యాక సీఎం పేర్లు మారినా హత్యా రాజకీయాలు, బెదిరింపులు, వేధింపులు, దౌర్జన్యాలే. బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టడం, జైలుకు పంపడం దానికి పరాకాష్ట. ఇలాంటిది మరొకటి జరిగితే సహించేది లేదు...ఖబడ్దార్ అంటూ నిప్పులు చెరిగారు.

"ఎంతమందిని కొడతారు..ఎన్నికళ్లు పొడుస్తారు..? ఏదో ఎమోషనల్‌గా పొడిచారని సీపీ స్థాయిలో ఉన్న పోలీసు అధికారి బాధ్యతారాహిత్యంగా మాట్లాడతారా? దాడి సమయంలో జనం రావడంతో పారిపోయారు. లేకపోతే ఇంకో కన్ను కూడా పొడిచేవారు. ఇంత ఘోరం జరిగితే, తిరిగి మళ్లీ గాంధీపైనే కేసు పెట్టాలని చూస్తారా? దీని వెనకాల ఉండే వ్యక్తులకు ఒకటే చెబుతున్నా.. మీకు, మీ కుటుంబానికి ఇలాంటిదే జరిగితే ఎలా ఉంటుంది? రేపు, ఎల్లుండి కూడా ఉంటాయనే విషయం గుర్తుంచుకోండి.. ఇప్పటికే వైసీపీ దౌర్జన్యాలపై రాష్ట్రంలో మహిళలే తిరగబడుతున్నారు. మీరు బజారులో తిరగలేని పరిస్థితి వస్తుంది... జాగ్రత్త" అని తీవ్రంగా హెచ్చరించారు.

గాంధీ కన్ను పొడవడం కక్షపూరిత, దుర్మార్గమైన చర్య, దోషుల్ని వదిలిపెట్టం. ఈ కేసులో న్యాయం జరిగేదాకా వదలం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గాంధీ పోరాడుతుంటే దాడి చేశారు. ప్రభుత్వమే ఈ దాడులు చేయిస్తోంది. వైకాపా నేతలను హెచ్చరిస్తున్నా.. ఈ కేసులో దోషులను ఎవరినీ వదిలిపెట్టం. గూండాయిజాన్ని నమ్ముకున్న వాళ్లెవరూ బాగుపడలేదని అన్నారు. గతంలో విజయవాడలో పట్టాభి ఇంటిపై కూడా దాడిచేశారు.ఆ రోజే కఠిన చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు... ప్రజల కోసం మేం పోరాడుతున్నాం, మా గొంతునొక్కితే ఇంకెవరూ నోరుతెరవరని అనుకోవడం పొరపాటు. మీ దుర్మార్గాలకు టీడీపీ అడ్డుగా ఉంది కాబట్టి, టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారు. ప్రజల్లో చైతన్యం వస్తే మీ ఆటలు సాగవు. ప్రజలే తిరుగుబాటు చేసే రోజులు వచ్చాయి. మొన్నటివరకు తప్పుడు కేసుల పరంపర, ఇప్పుడు దాడుల పరంపర కొనసాగిస్తున్నారు. మీ దాడులకెవరూ ఇక్కడ భయపడరు... గతంలో ఇలాగే విర్రవీగిన కిరాయిమూకల కొమ్ములు విరిచాం... రాబోయే రోజుల్లో మీ అరాచకాలను అడ్డుకుంటాం. చెన్నుపాటి గాంధీ కుటుంబానికి టీడీపీ అన్నివిధాలా అండగా ఉంటుందని" చంద్రబాబు భరోసా ఇచ్చారు.

"విజయవాడలో టీడీపీ మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై దాడి చాలా దారుణం, దుర్మార్గ చర్య. ఇలాంటి ఉన్మాదాన్ని చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. నీతి నిజాయితీగా పనిచేసే వ్యక్తి, కాబట్టే గాంధీ మూడుసార్లు కార్పొరేటర్గా ఎన్నికయ్యారు, ఇప్పుడాయన భార్య కార్పొరేటర్‌గా ఉన్నారు. దేశభక్తుల కుటుంబం కాబట్టే గాంధీ, బోస్ అని పేర్లు పెట్టుకున్నారు. అలాంటి వ్యక్తిపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నా,గర్హిస్తున్నా.. పూరింట్లో ఉండి సేవ చేస్తూ ప్రజాదరణ పొందిన వ్యక్తి చెన్నుపాటి గాంధీ. అనారోగ్యంతో ఉన్న అశోక్‌బాబును పరామర్శించడానికి ఆ ప్రాంతానికి వెళ్లినపుడు అక్కడే ఉన్న గాంధీ ఇంటికి కూడా వెళ్లాను. నీతినిజాయితీగా ప్రజాసేవ చేస్తున్నారనేది వాళ్లిల్లు చూస్తేనే తెలుస్తుంది. ఇన్నాళ్ల రాజకీయాల్లో ఉండికూడా ఒక చిన్న పూరింటిలో ఉండే కుటుంబాన్ని చూసి నేనే షాక్ అయ్యాను. అలాంటి వ్యక్తిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా"నని చంద్రబాబు పేర్కొన్నారు. ఒకప్పుడు గొడవలకు మారుపేరుగా ఉండే విజయవాడను నేను ముఖ్యమంత్రి కాగానే ప్రశాంత నగరంగా మార్చాను. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక మళ్లీ రౌడీ మూకలు పేట్రేగిపోతున్నాయని అన్నారు. చంద్రబాబు వెంట తెలంగాణ టీడీపీ అధ్యక్షులు బక్కని నర్సింహులు, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి, టీడీ జనార్దన్, శ్రీనివాస నాయుడు, పెద్దోజు రవీంద్రాచారి, సంధ్యపోగు రాజశేఖర్, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.





# ఇంకా ఎంతకాలం స్టిక్కర్ల బతుకు జగన్‌రెడ్డీ?

- సింహభాగం సంగం బ్యారేజ పనులు చేసిందెవరు?
- చంద్రబాబు హయాంలోనే 80శాతం పనులు
- మూడేళ్లలో చేసింది 10 శాతం పనులు మాత్రమే
- ఇంకా 10శాతం మిగిలి ఉండగానే ఓపెనింగ్
- అంతా తానే చేసినట్లుగా జగన్ రెడ్డి కలరింగ్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

కూల్చడమే తప్ప నిర్మాణం తెలియని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలోని విధ్వంసక ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40నెలలు పూర్తికావస్తోంది. అభివృద్ధి విషయంలో మూడేళ్లలో అంగుళం కూడా ముందుకు కదలించలేని చేతగాని జగన్ సర్కార్... గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులకు రిబ్బన్ కటింగ్‌లు చేసుకుంటూ తామే చేసినట్లుగా కలరింగ్ ఇచ్చుకుంటోంది. చంద్రబాబు నాయుడు హయాంలో 80శాతం పూర్తిచేసిన నెల్లూరు సమీపంలోని సంగం బ్యారేజిని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మంగళవారం ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులకు స్టిక్కర్లు వేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న జగన్ రెడ్డి మూడేళ్లలో అపసోపాలు పడుతూ కేవలం 10శాతం పనులు పూర్తిచేసి అంతా తానే చేసినట్లుగా డప్పాలు కొట్టుకుంటున్నారు. వాస్తవానికి సంగం బ్యారేజ్ పనులను శరవేగంగా పరుగులు తీయించి నెల్లూరు ప్రజల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది.

టిడిపి హయాంలో దాదాపు 80శాతం పనులు పూర్తి చేయగా, 40నెలల జగన్ రెడ్డి పాలనలో కేవలం 10శాతం పనులు మాత్రమే పూర్తిచేశారు. బ్యారేజ్ పరీవాహక ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించక పోవడంతో జనార్దన్‌నగర్, ఇస్లాంపేట, బుజ్జమ్మ దొంక, పొర్లుకట్ట, మన్సూర్ నగర్, భగత్ సింగ్ కాలనీ, శివగిరి కాలనీలు మునిగిపోయే ప్రమాదముందని తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రాజెక్టు పనులు 2008లో ప్రారంభమైనా 2014 నాటికి ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. 2015లో చంద్రబాబునాయుడు గారు ప్రాజెక్టులో మార్పులు చేసి పనులు ముమ్మరం చేశారు.

సంగం బ్యారేజ్ సంపూర్ణంగా పూర్తయితే పెన్నా డెల్టా, కనుపూరు, కావలి కాలువ కింద సాగులో ఉన్న దాదాపు 3.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. బ్యారేజ్‌పై రవాణాకు వంతెన నిర్మించడంతో సంగం నుంచి పొదలకూరు, చేజర్ల, రాపూరు, వెంకటగిరి మండలాలకు రాకపోకలు వీలవుతుంది. అంతే కాకుండా బ్యారేజ్ నీరు నిల్వ ఉండటంతో భూగర్భ జలమట్టం పెరిగి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సంగం బ్యారేజికి పనులు పూర్తి చేసింది టీడీపీ అయితే మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజ్‌గా పేర్లు మార్చుకొని రిబ్బన్ కటింగ్ చేసుకుంటున్నారు.

## దాచేస్తే నిజాలు దాగవు జగన్ రెడ్డి?

వాస్తవానికి జగన్ 2019 మే 30న ప్రమాణ స్వీకారం చేసేనాటికే ఈ బ్యారేజ్ పనులు 82.86 శాతం పూర్తయ్యాయి. నెల్లూరు బ్యారేజికి రూ.91 కోట్లు, సంగం బ్యారేజికి రూ.64 కోట్లు వెచ్చిస్తే ఆ రెండు ప్రాజెక్టులు ఏడాదిలోపు పూర్తి చేయవచ్చని 2019 నవంబరులోనే ప్రణాళిక రూపొందించారు. 2020 నవంబరు 11న జగన్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో నెల్లూరు, సంగం బ్యారేజీలను 2021 జనవరిలో ప్రారంభించాలని నిర్ణయించారు. రేపో, మాపో అంటూ చివరికి పనులు పూర్తి కాకపోయినా హడావుడిగా సెప్టెంబర్ 06, 2022న ప్రారంభోత్సవానికి ముహూర్తం నిర్ణయించారు.

## జలవనరుల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

చంద్రబాబు నాయుడు 5 ఏళ్లలో 68,293 కోట్లు ఖర్చు చేసి 62 ప్రాజెక్టుల పనులు పరుగులు తీయించి 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందిస్తే మీరు మాత్రం జల వనరుల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి దోచుకుంటున్నారు. జగన్ రెడ్డి 3 ఏళ్లలో జల వనరుల ప్రాజెక్టులకు రూ. 17,534.31 ఖర్చు చేశారు. అంటే ఏడాదికి ఖర్చు చేసింది 5,844.77 కోట్లు మాత్రమే. కాని చంద్రబాబు నాయుడు గారు ఏడాదికి రూ.13,600 కోట్లు ఖర్చు చేశారు.

రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్టర్లను మార్చి కమీషన్లు దండుకుంటున్నారు. రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులను కేంద్రం గెజిట్ జారీ చేసి తన చేతుల్లో తీసుకున్నా కనీసం నోరెత్తని చేతగాని, చేవచచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. హైదరాబాద్ లోని ఆస్తులను కాపాడుకోవటానికి, స్వప్రయోజనాల కోసం పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర ఏపీ నీటి హక్కులను బలిపెట్టారు. జగన్ చేతగానితనంతో ప్రాజెక్టులకు మరమ్మత్తులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు 3వ గేటు, అన్నమయ్య ప్రాజెక్టు, పులిచింతల గేటు కొట్టుకుపోయాయి. కమీషన్ల కక్కుర్తిని పక్కన పెట్టి చిత్తశుద్ధితో సంగం బ్యారేజ పనులు సంపూర్ణంగా పూర్తిచేసి చేసి రైతన్నలకు సాగు నీరందించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది.

# చదువునేర్పే గురువులకు అడుగడుగునా అవమానాలా?

- ఇదేనా గురుపూజోత్సవం రోజున మీరిచ్చే గౌరవం?
- సర్వేపల్లి చిత్రపటం వద్ద చంద్రబాబు నివాళులు



అమరావతి: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందేశమిస్తూ... పిల్లలను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే మహత్కార్యాన్ని నిర్వర్తిస్తోన్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. గురువును దైవంగా భావించే సమాజం మనది. తలెత్తుకు జీవించే గౌరవ స్థానంలో ఉండే ఉపాధ్యాయులు ఏపీలో ఈరోజు ప్రభుత్వ కక్ష సాధింపుకు గురవుతుండటం దురదృష్టకరం. గురుపూజోత్సవం వేళ గురువులకు జీతాల చెల్లింపు చెయ్యకపోవడమే ఈ ప్రభుత్వం ఇచ్చే గౌరవమా? సీపీఎస్ రద్దు కోసం అడగకూడదు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీని అడ్డుకోసం రోడ్లు ఎక్కినా నోరెత్తకూడదు. పాఠశాలల విలీనం పేరిట విద్యను బాలబాలికలకు దూరం చేస్తుంటే మాట్లాడకూడదు. ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో ఒత్తిడి తెచ్చి విద్యా ప్రమాణాలను నాశనం చేస్తున్నా వారు ప్రశ్నించకూడదు అంటోంది ప్రభుత్వం.

విద్యా శాఖలో సంస్కరణల పేరుతో తెచ్చిన సంక్షోభానికి ప్రభుత్వం తెరదించాలి. విద్యా వ్యవస్థపై బాధ్యతగా, విద్యను అందించే గురువులపై గౌరవంగా వ్యవహరించాలని చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




# బ్రిటన్ ప్రధానిగా లిజ్ ట్రస్

- ఉత్కంఠపోరులో రిషిపై గెలుపు
- 20 వేల ఓట్ల తేడాతో ఘనవిజయం
- యూకే చరిత్రలో మూడవ మహిళా ప్రధానిగా ట్రస్
- ప్రజల ప్రధానిగా ఉంటానని ప్రకటన



లండన్: బ్రిటన్ ప్రధాని పదవికోసం జరిగిన ఉత్కంఠభరిత ఎన్నికల్లో విదేశాంగశాఖ మంత్రి లిజ్ ట్రస్ ఎన్నికయ్యారు. జూలైలో బోరిస్ జాన్సన్ రాజీనామాతో విదేశాంగ మంత్రి లిజ్ ట్రస్, మాజీ ఆర్థికమంత్రి రిషీ సునాక్ హెరాహోరీ తలపడ్డారు. లిజ్ ట్రస్ కు 81,326 ఓట్లు రాగా, రిషీ సునాక్ కు 60,399 ఓట్లు మాత్రమే లభించాయి. బోరిస్ జాన్సన్ రాజీనామాతో వేసవి-పొడవునా అంతర్గత పోటీ ఏర్పడిన తర్వాత ట్రస్ తన ప్రత్యర్థిని దాదాపు 20వేల ఓట్ల తేడాతో ఓడించింది. ప్రారంభం నుంచి రిషి సునాక్, లిజ్ ట్రస్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా...లిజ్ ట్రస్ వైపే టోరీ ఓటర్లు మొగ్గుచూపారు. మంగళవారం నాటి ఫలితాలతో ఐదు వారాల ఉత్కంఠకు తెరపడింది. బ్రిటన్ ప్రధాని పదవిని చేపట్టనున్న మూడో మహిళగా లిజ్ ట్రస్ నిలుస్తారు. మార్గరేట్ థాచర్, థెరిస్సా మే తర్వాత ప్రధానిగా లిజ్ ట్రస్ ఎన్నికయ్యారు. ఫలితాల తర్వాత ట్రస్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల ప్రధానిగా పేరు తెచ్చుకుంటానని తెలిపారు. తనకు ఓటువేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పన్ను తగ్గింపుల వాగ్దానం అమలుకు కృషిచేస్తానని, పెరుగుతున్న ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనే చర్యలు చేపడతానని ఆమె ప్రతిజ్ఞ చేసింది. 2015 ఎన్నికల తర్వాత కన్జర్వేటివ్‌ల నాల్గవ ప్రధానమంత్రిగా ట్రస్ ఎన్నికయ్యారు. క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ట్రస్ బాధ్యతలు చేపట్టడం కత్తిమీద సాములాంటిదే. జూలైలో 10.1 శాతానికి చేరిన ద్రవ్యోల్బణం వల్ల దీర్ఘకాలంగా మాంద్యం ఏర్పడుతుందని నిపుణులు అంచనా వేశారు. వివాదాల ఆరోపణల నేపథ్యం తర్వాత జూలైలో బోరిస్ జాన్సన్ రాజీనామాను ప్రకటించవలసి వచ్చింది.

## ట్రంప్ నివాసంపై ఎఫ్‌బిఐ దాడులపై
# స్వతంత్ర సమీక్ష

వాషింగ్టన్: ఫ్లోరిడాలోని తన ఇంటిపై ఎఫ్‌బిఐ దాడిచేసి పలు పత్రాలను స్వాధీనం చేసుకున్న అంశంపై స్వతంత్రంగా సమీక్షించడానికి "స్పెషల్ మాస్టర్" ను నియమించాలని ట్రంప్ చేసిన అభ్యర్థనను యుఎస్ న్యాయమూర్తి సోమవారం ఆమోదించారు. న్యాయవాది-క్లయింట్ ప్రత్యేకాధికారం ద్వారా సేకరించిన మెటీరియల్ కోసం ప్రత్యేక మాస్టర్‌ను నియమించడం జాతీయ భద్రతకు హాని కలిగించవచ్చని, ప్రభుత్వ బృందం ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తి చేసినందున ఇది అనవసరమని వాదిస్తూ ప్రభుత్వ న్యాయవాదులు వ్యతిరేకించారు. "స్వాధీనం చేయబడిన ఆస్తిని సమీక్షించడానికి, ప్రత్యేక అధికారాలను నిర్ధారించడానికి, దానిపై సిఫార్సులు చేయడానికి, ఆస్తిని తిరిగి ఇవ్వడానికి క్లెయిమ్‌లను మూల్యాంకనం చేయడానికి ఒక ప్రత్యేక మాస్టర్‌ను నియమించబడతారు" అని న్యాయమూర్తి ఐలీన్ కానన్ తమ తీర్పులో పేర్కొన్నారు.

# ఆఫ్రికాలో 22 మిలియన్లకు పెరిగిన అన్నార్తులు

**ఆకలి బాధలు తీర్చేందుకు కీటకాహారంపై అధ్యయనం • పైలట్ ప్రాజెక్టు కోసం యూకే సంస్థ 50,000 పౌండు**



లండన్: ఆహార కొరతతో కొట్టుమిట్టాడుతున్న ఆఫ్రికన్ దేశాలు కీటకాహారాన్ని ప్రత్యామ్నాయంగా తీసుకోవాలంటూ బ్రిటీష్ సంస్థ కోరినట్లు ది గార్డియన్ పత్రిక తెలిపింది. కీటకాహారంపై అధ్యయనం చేసేందుకు ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, జింబాబ్వే వంటి దేశాల్లో కీటక ఆహార అభివృద్ధి చేయడమే పైలట్ ప్రాజెక్ట్ లక్ష్యం. సాంప్రదాయ పశువుల కంటే కీటకాలకు తక్కువ భూమి, నీరు సరిపోతాయి కాబట్టి ప్రోటీన్ లభ్యత ఉండే తిన దగిన కీటకాలను గుర్తించడమే ప్రాజెక్టు ఉద్దేశం అని రాసింది. అయితే, సాంస్కృతిక విముఖత, అభిరుచికి సంబంధించిన అనేక సమస్యల కారణంగా ప్రపంచం లోని అనేక ప్రాంతాల్లో దీనిపై అధ్యయనం చేయడం కష్టతరమని పేర్కొంది.

ఆఫ్రికన్ గొంగళి పురుగులు, పలస వచ్చిన మిడుతలు, నల్ల సైనిక ఈగలు తినడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలపై అధ్యయనం చేసేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ ఛారిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా 50,000 పౌండ్లు మంజూరు చేసినట్లు ది గార్డియన్ తెలిపింది. ఆఫ్రికాలోని అనేక ప్రాంతాలలో కీటకాలు సాంప్రదాయ వంటకాలలో సర్వసాధారణం. ఇక్కడ 250 కంటే ఎక్కువ కీటక జాతులు తినదగినవని అన్నాయని నమ్ముతారు. ప్రపంచ జనాభా చాలా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కీటకాలను మానవ ఆహారంగా ఉపయోగించడంపై రోజురోజుకు ఆసక్తి పెరుగుతోంది.

కీటకాలలో అధిక-నాణ్యత గల జంతు ప్రోటీన్ లభిస్తుంది. అంతేకాకుండా ఇవి ఫ్యాట్స్, మాక్రోన్యూట్రియెంట్లకు మంచి మూలం. అందుబాటులో ఉన్న చవకైన ఆహార వనరులుగా కీటక జాతులు ఆహార భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ప్రాజెక్టు ఉత్తర దక్షిణ కివు ప్రావిన్సుల్లో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఇక్కడ గ్రామీణులకు జీవనోపాధి కోసం పశువుల పెంపకం కీలకమైనది. అయితే, ఇక్కడ జనాభా పెరగడం వల్ల పశుపోషణకు ఆస్కారం తక్కువ.

అంతేకాకుండా, పశువుల ఉత్పత్తి, నీటి వనరులపై భారం పడుతోంది. దక్షిణ కివు ప్రాంతంలో ఇప్పటికే 23 రకాల కీటకాలను ఆహారంగా తీసుకుంటున్నారు. కానీ, కాంగో ఆఫ్రికన్ లు తరచూగా వాటిని ఉత్పత్తి చేయరు. సీజన్ లో వాటిని సేకరించి తింటారు. ఆఫ్రికన్ పామ్ వీవిల్, బ్లాక్ బీటిల్, చెదపురుగులు, క్రికెట్‌లు ఈ ప్రాంతంలో తరచూగా తినే కీటక జాతులు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) ప్రకారం ఆఫ్రికాలో ఆకలి ముప్పును ఎదుర్కొంటున్న వారి సంఖ్య 22 మిలియన్లకు పెరిగింది. కెన్యా, సోమాలియా, ఇథియోపియాలలో సంవత్సరాల తరబడి వర్షాభావ పరిస్థితుల కారణంగా 40 ఏళ్లలో ఎన్నడూ లేనంత కరువు, ఆకలి బాధలు చవిచూడాల్సి వచ్చింది. దాదాపు నాలుగేళ్లుగా సరైన వర్షం లేకపోవడంతో ఆహారం కోసం లక్షలాది జంతువులు చనిపోయాయి. పంటలు నాశనమయ్యాయి. ఆహారం, నీటి కోసం 1.1 మిలియన్ల మంది ప్రజలు వలస వెళ్లాల్సి వచ్చింది.

# సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేయొద్దు!

## సిఎంకు నారా లోకేష్ లేఖ



అమరావతి: రాష్ట్రానికి జీవనాడిలాంటి జల వనరుల ప్రాజెక్టులు నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రి జగన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్ కు లోకేష్ ఒక లేఖరాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఏ తేదీల్లో ఏఏ ప్రాజెక్టులను ప్రారంభిస్తారో అప్పటి జలవనరుల మంత్రి జూలై 10, 2019న అసెంబ్లీ సాక్షిగా బల్లగుద్దీ మరీ ప్రకటించారు. మంత్రి గారి ప్రకటించి నేటికీ 34 నెలలైంది. ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదు. మా ఐదేళ్ల పాలనలో 68,293 కోట్లు ఖర్చు చేసి 62 ప్రాజెక్టుల పనులు చేపట్టాం. 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టుకు నీరందించాం. రికార్డు స్థాయిలో 3,348 కాల్వల్ని అభివృద్ధి చేసి 4,735 చెరువులకు అనుసంధానించాం. 93,308 చెక్ డ్యాములు, 27,866 ఊట చెరువులు, 8.4 లక్షల పంట కుంటలతో భూగర్భజలాలు పెరిగేందుకు కృషి చేశాం. తాగునీటికి కటకటలాడే రాయలసీమకి సాగు నీరు అందించాం. మీరు అధికారంలోకి వచ్చాక రాయల సీమ ఎత్తిపోతల పథకం పేరుతో జలజగడం సృష్టించి వేడుక చూస్తున్నారు. తెలంగాణలోని అక్రమ,కేసుల్లోంచి బయటపడేందుకు ఏపీ ప్రయోజనాల్ని తాకట్టు పెట్టడం దారుణం. ప్రతిపక్షనేతగా కాళేశ్వరం ద్వారా రాయలసీమకు అన్యాయం జరుగుతుందని దీక్షలు చేసిన మీరు, సీఎం అయ్యాక అదే ప్రాజెక్టు ప్రారంభానికి వెళ్లడం రాయలసీమ ప్రజలకు చేసిన ద్రోహం కాదా? అని ప్రశ్నిస్తున్నాను.

టిడిపి ఏడాదికి రూ.13,600 కోట్లు జలవనరులపై ప్రాజెక్టులపై ఖర్చుచేస్తే, మీరు ఏడాదికి 5,844.77 కోట్లు వెచ్చించి ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేదు. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్టర్లను మార్చి కమీషన్లు దండుకుంటున్నారు. టిడిపి సర్కారు ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి రూ.10,747.67 కోట్లు ఖర్చు చేస్తే, మీ పాలనలో కేవలం రూ.2,737.42 కోట్లు మాత్రమే ఖర్చు చేశామని నవంబర్ 23, 2021 అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. హంద్రీ నీవా ప్రాజెక్టుకు తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5,738.1 కోట్లు ఖర్చు చేస్తే మీరు కేవలం రూ రూ.504.31 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. దీనికోసం 07.06.2021న జీవో నెం.30 ద్వారా రూ.1977 కోట్లు అంచనాలు కూడా పెంచుకున్నారు. గాలేరు – నగరి సుజల స్రవంతికి టీడీపీ హయాంలో రూ.2,394.68 కోట్లు ఖర్చు చేస్తే మీరు కేవలం రూ.759.99 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అటకెక్కించారు. వంశధార, మహేంద్ర తనయ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. ప్రకాశం జిల్లా వర ప్రదాయిని వెలిగొండ అనుమతులు లేని ప్రాజెక్టుగా కేంద్రం గెజిట్ లో పేర్కొన్నా ప్రశ్నించలేని దయనీయస్థితిలో మీరున్నారు. 23.12.2020న సమాచారం హక్కు చట్టం ప్రకారం టిడిపి హయాంలో మొదటి టన్నెల్ 99.45 శాతం, రెండో టన్నెల్ 60.91శాతం పనులు పూర్తయితే, మీరే ఈ పనులు చేసినట్టు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు.

కొత్త, పాత ప్రాజెక్టులకు కలిపి మొత్తం రూ.1.36 లక్షల కోట్లు అవసరం రాగా, మీరు నిధులు కేటాయించకపోవడంతో ఈ ప్రాజెక్టుల పూర్తి అగమ్యగోచరంగా తయారైంది. మా పాలనలో పూర్తయి, మిగిలిన చిన్న పనులు చేస్తే ప్రారంభించాల్సిన నెల్లూరు, సంగం బ్యారేజీలని ఇప్పటివరకూ ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నిస్తున్నాను. తన నియోజకవర్గమైన కుప్పం కంటే ముందుగా పులివెందులకి నీళ్లిచ్చిన ఘనత మా అధినేత చంద్రబాబు గారిది. కుప్పంకి నీరు వెళ్లకుండా అడ్డుకున్న దుష్టబుద్ధి మీది. కొత్త ప్రాజెక్టులు ఎలాగూ కట్టలేరు, కనీసం ఉన్న ప్రాజెక్టుల మరమ్మత్తులు చేయటం చేతకాని నిస్సహాయ ప్రభుత్వంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. ప్రకాశం బ్యారేజీ గేటు, పులిచింతల గేటు, గుండ్లకమ్మ ప్రాజెక్టు 3వ గేటు కొట్టుకుపోయి టీఎంసీల నీరు వృధా అయ్యింది. గేట్లు బిగించలేని అసమర్థ సర్కారు వల్లే,అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొని పోయి 62మంది మృత్యువాత పడ్డారని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పార్లమెంట్ సాక్షిగా చెప్పారు. కమీషన్లు పిండుకోవడం ఆపి, జలవనరుల ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు విదేశీ విద్య మిథ్య

- పేరుకే విదేశీ విద్య పథకం
- పేదలకు విదేశీ విద్యా ఫలాలు అందని ద్రాక్షే

విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్యా పథకం పేరుకే పరిమితమైందని, పేద విద్యార్థులకు అందని ద్రాక్షాల తయారైందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి ఆరోపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో విద్యా సంవత్సరం ఏప్రియల్ నాటికి ముగుస్తుందని, విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకున్న విద్యార్థులు మే నెలలో తదితర విదేశీ యూనివర్సిటీలకు దరఖాస్తు చేసుకుంటారన్నారు. విదేశీ యూనివర్సిటీలలో జూలై నుండి అక్టోబర్ మధ్యలో తరగతులు ప్రారంభమవుతాయని, ఇది ఏమీ పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణకే సెప్టెంబర్ 30వ తేదీని గడువు తేదీ ప్రకటించిందని, దీనివలన విద్యార్థులకు ఎలాంటి లాభం చేకూరదన్నారు. ఇప్పటికే 90శాతం మంది విద్యార్థులు చదువుకోవడానికి విదేశాలకు వెళ్లిపోయారన్నారు. విద్యార్థుల ప్రభుత్వానికి దరఖాస్తులు సమర్పించిన తరువాత, ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ప్రకటించటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికే విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లిపోయిన విద్యార్థులు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలంటే అది వారికి పెనుభారం కాదా అని ప్రశ్నించారు.



గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో విద్యార్థులు విదేశీ విద్యకు దరఖాస్తు చేసిన తర్వాత వారికున్న అర్హతలు, ఏ దేశంలో చదువుకోవాలనుకుంటున్నారో, ఆదేశ యూనివర్సిటీ స్థితి గతులు చూసి, విద్యార్థులు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూకి హాజరుకానప్పటికీ విదేశీ విద్యా ప్రోత్సాహకాలు మంజూరు చేసే వారన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే పేద విద్యార్థులకు విదేశీ విద్యను అందించే ప్రోత్సాహకం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందని, ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటీ ఓసీ వర్గాల్లోని పేద విద్యార్థులను విదేశీ విద్యకు దూరం చేయాలనే ప్రభుత్వ కుట్ర తేటతెల్లమవుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విదేశీ విద్యా పథకంపై ఉన్న నిబంధనలను సడలించి, విద్యార్థులకు వెంటనే విదేశీ విద్యా ప్రోత్సాహకాలు అందించాలని గురుమూర్తి, కనకాచారి డిమాండ్ చేశారు.

# ఎవరూ ఊహించనిస్థాయిలో ఈసారి టిడిపి జయకేతనం!

**ఇప్పటికే పీకే నుంచి జగన్ రెడ్డికి సంకేతాలు ● అందుకే దిక్కుతోచక రాజకీయ ప్రత్యర్థులపై దాడులు**

**తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్**



సింగపూర్: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎవరూ ఊహించనిరీతిలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించబోతోందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం సింగపూర్ ఫోరం అన్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల 100వ రోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ... ఇప్పటికే జగన్‌రెడ్డి వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ పూర్తి నివేదికను ఆయనకు తెలియజేశారని, దీంతో ఆత్మరక్షణలో పడిన జగన్‌రెడ్డి అసహనంతో తమ తొత్తులైన పోలీసులతో దాడులకు దిగుతున్నారని దుయ్యబట్టారు. వంద మంది జగన్‌రెడ్డిలు, వెయ్యిమంది ప్రశాంత్ కిషోర్‌లు కలిసినా ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. జగన్‌రెడ్డి మూడేళ్ల విధ్వంసక పాలనతో జనం విసిగిపోయారని, రాష్ట్రంలో ఏ వర్గమూ ప్రశాంతంగా బతకలేని దుర్భర పరిస్థితులను జగన్ కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసానికి అడ్డుకట్టవేసి,తిరిగి రాష్ట్రాన్ని పునర్నిర్మించడం ఒక్క



చంద్ర బాబునాయుడు వల్ల మాత్రమే సాధ్యమని రాష్ట్ర ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించుకోవల్సిన ఏపి ప్రజల చారిత్రక అవసరమని చెప్పారు. తెలుగుదేశం స్థాపనతో అన్న ఎన్టీఆర్ తెచ్చిన విప్లవాత్మక మార్పులు వాటిని చంద్రబాబు ఇంకా ముందుకు తీసుకుపోయిన విధానాన్ని పట్టాభి ఈ సందర్భంగా వివరించారు. సింగపూర్ తెలు గుదేశం ఫోరం చేస్తున్న కార్యక్రమాలని అభినందించారు. ఇది ఇలానే కొనసాగిస్తూ రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి తమవంతు సహకారం అందించాలని పట్టాభి రామ్ సింగపూర్‌లోని టిడిపి కేడర్‌కు విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో టిడిపిని అధికారంలోకి తేవాలి!

**ఎన్ఆర్ఐ యుఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం ● చికాగోలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు**

చికాగో(యుఎస్ఏ): ఎన్టీఆర్ స్ఫూర్తితో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని ఎన్ఆర్ఐ యూఎస్ కో ఆర్డినేటర్ కోమటి జయరాం పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ కలలుకన్న అభివృద్ధి, సంక్షేమ రాజ్యం రావాలంటే చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. చికాగోలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన నాలుగో మహానాడుకు జయరాం కోమటి అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరంగా ప్రవాసాం ధ్రులు భావిస్తున్నారు. ప్రస్తుత పాలకులపై నమ్మకం లేక పెట్టుబడులు ఆగిపోయాయి. అభివృద్ధి కుంటుపడిపో యింది. అమరావతి రాజధానిలో అనేక పరిశ్రమలు స్థాపించేందుకు ప్రవాసాంధ్రులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిం చాయి. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే పెద్దఎత్తున దాడు లకు దిగుతున్నారని అన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుం దోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే పరి స్థితి నెలకొంది. పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను అడ్డుకోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.



గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బా రావు మాట్లాడుతూ సమాజాన్ని జగన్‌రెడ్డి తనస్వార్థ రాజ కీయ ప్రయోజనాల కోసం కుల, మత, ప్రాంతాల వారీ గా విభజించి పాలిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రవాసాం ధ్రులపై ఉందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమాన్ని చికాగో టీడీ పీ సీనియర్ నాయకులు హేమకానూరు సమన్వయ పరి చగా, సీనియర్ నాయకులు కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, శ్రీలత గరికపాటి, రాందిని దువ్వూ రి, వాసవి చక్కా, పొట్లూరి దేవీప్రసాద్, రవి కాకర, హను చెరుకూరి, హరీష్ జమ్ముల, చిరంజీవి గళ్ల, కృష్ణ మోహన్, శ్రీనివాస్ పెదమల్లు, శ్రీహరి కల్వ, ప్రదీప్ వేములపల్లి, మదన్ పాములపాటి, మహేష్ కాకరాల, వినోద్ పాల్గొన్నారు.



# ఇదేనా మీరు చెప్పే రైతు రాజ్యం?

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో రైతుల సమస్య ఒక్కటి తీర్చలేదని, ఇదేనా మీరు చెప్పే రైతు రాజ్యం అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులకు మరమ్మతులు లేవని, సరైన నిర్వహణ లేదని సోమవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. జలాశయాల గేట్లు మొరాయిస్తున్నాయని, మొన్న పులిచింతల గేటు, నిన్న గుండ్లకమ్మ గేటు, నేడు తాండవ జలాశయం కాలువ రెగ్యులేటింగ్ గేటు... నీరంతా వృథా అవుతోందన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ స్పిల్ వే వద్ద ఏర్పడ్డ అతిపెద్ద గొయ్యిని గురించి నిపుణుల కమిటీ హెచ్చరించినా నేటి వరకూ పూడ్చలేదని మండిపడ్డారు.

గత ప్రభుత్వంలో పరుగులెత్తిన పోలవరం ప్రాజెక్ట్, నేడు పూర్తిగా పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంగం బ్యారేజ్ పనులు కూడా నత్త నడక నడుస్తున్నాయన్నారు. గుండ్లకమ్మ నీరంతా సముద్రం పాలు చేశారని, రైతులకు సాగు నీరు లేదని, మత్స్య సంపద నాశనమైందని, అక్కడి మత్స్యకారుల పొట్టపై కొట్టారని పేర్కొన్నారు. పాడి సంపదపై ఆధార పడ్డ రైతులకూ ఇది పెద్ద దెబ్బేనని తెలిపారు. నీటి కాలువల నిర్వహణ సరిగాలేదని, పూడుకుపోయిన కాలువల వల్ల చివరి భూముల వరకూ నీరు చేరడంలేదన్నారు. ఇలసిరి లేదు, ఆల కళ లేదు, రైతులకు ఏ ప్రయోజనం లేదని తెలిపారు. టమాటా, వరి ధాన్యం, బంతి.. ఇలా పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని, ఏదో ఒక ధరకు అమ్మినా ఎన్ని నెలలైనా బకాయిలు చెల్లించడంలేదని పేర్కొన్నారు.

### వైసీపీ వారి కోసమే ఆర్బీకేలు

ఆర్బీకేలు పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్న చందంగా ఉన్నాయని, అవి వైసీపీ వారి కోసమే ఏర్పాటయిన వ్యవస్థ అని రైతులు మథనపడుతున్నట్లు తెలిపారు. హెల్మెట్లకు మీటర్ల పేరుతో రైతులకు ఉరి తాళ్ళు వేస్తున్నారని మండిపడ్డారు. విత్తు వేసే దగ్గర నుంచి ధాన్యం అమ్మి సొమ్ము చేతికి వచ్చే వరకూ ప్రతి అడుగులో అవరోధాలు, ప్రతికూల పరిస్థితులతో అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరిగి దిక్కు తోచక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలన్నిటికీ పరిష్కార మార్గాలు చూపి రైతుల ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా వ్యవసాయరంగాన్ని భ్రష్టు పట్టించి, అన్ని సమస్యలను రైతుల నెత్తిన వేసిన ఈ అసమర్థ ప్రభుత్వం తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఇవన్నీ గమనించాలని అచ్చెన్నాయుడు ప్రజలను కోరారు.

## లిక్కర్ స్కామ్‌లో భారతి పేరు బయటపెట్టామని

# చంద్రబాబు కుటుంబంపై దూషణలు

## రైతుల కోసం ప్రారంభించిన డిస్టలరీల్లో మద్యం పారిస్తున్నారు • టీడీపీ అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ

అమరావతి: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వైఎస్ భారతి, ఏ2 విజయసాయిరెడ్డి పాత్రను తాము బయటపెట్టామని అక్కసుతోనే చంద్రబాబు కుటుంబంపై వైసీపీ మూక వ్యక్తిగత దూషణలకు దిగుతోందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా.... లిక్కర్ స్కామ్ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి గురించి ఆరోపణలు చేస్తున్నారు. హెరిటేజ్ సంస్థ ద్వారా వారు లక్షలాది రైతులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి సేవలు అందిస్తున్నారు. నిత్యం ప్రజాసేవలో ఉన్న వారిపై అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ నేతలు మాట్లాడటమంటే ఆకాశంపై ఉమ్మేయడమే. మాకు సంస్కారం ఉంది కాబట్టే వైఎస్ భారతి, షర్మిల గురించి దూషణలు చేయలేదు. వ్యక్తిగత దూషణలకు దిగకుండా లిక్కర్ స్కామ్ పై మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా మీకు ఉందా?

అదాన్ డిస్టలరీ విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు రోహిత్‌రెడ్డి బినామీ కంపెనీగా రుజువైంది వాస్తవం కాదా? ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ9గా ఉన్న ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ జగతి పబ్లికేషన్స్‌లో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టింది నిజం కాదా? జగతి పబ్లికేషన్స్ ద్వారానే అవినీతి సాక్షి పత్రిక నడుస్తోంది వాస్తవం కాదా? బోలారం శివకుమార్, శ్రీనివాస్ కాశీనాయునుల,



ముప్పిడి అవినాష్‌రెడ్డి పేరుతో అదాన్ డిస్టలరీలను విజయసాయిరెడ్డి నడుపుతున్నారు. ఏపీలో రెండేళ్ల క్రితమే బినామీల పేరుతో అదాన్ డిస్టలరీస్‌ను స్థాపించిన విజయసాయిరెడ్డి వాటి ద్వారా వచ్చిన రూ.2వేల కోట్లను ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈఎండీ లుగా కట్టారు. దీనికి జగన్ రెడ్డికి, వైఎస్ భారతికి సంబంధాలున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ9గా ఉన్న ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ జగతి పబ్లికేషన్స్‌లో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టినట్లు సీబీఐ ఛార్జిషీటులో పేర్కొంది. జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ కేసులను ఎదుర్కొంటున్న కంపెనీల్లో ట్రైడెంట్ కంపెనీ ఒకటి. ట్రైడెంట్ కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, రోహిత్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, జగతి పబ్లికేషన్స్ అధినేత వైఎస్ భారతి ఢిల్లీ కుంభకోణంలో కీలకపాత్రధారులు, సూత్రధారులుగా ఉన్నారు. ఆధారాలన్నీ మా వద్ద ఉన్నాయి. త్వరలోనే ఢిల్లీ కుంభకోణంపై సీబీఐ ఛార్జిషీట్లు వేయబోతోంది. దీనిలో జగన్ కుటుంబ సభ్యులు, విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు నిందితులుగా తేలడం ఖాయం. తాడేపల్లి పునాదులు కదలడం ఖాయం. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసి లిక్కర్ స్కామ్ నుంచి తన వాళ్లను కాపాడేందుకే జగన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. పైకి మాత్రం ప్రత్యేక హోదా, పోలవరం, వెనకబడిన జిల్లాల ప్యాకేజ్ అంటూ అబద్ధాలు చెబుతున్నారు.

### రైతులను ఆదుకునేందుకు డిస్టలరీలను తెస్తే వాటిలో మద్యం పారిస్తున్నారు

నాడు చెరుకు రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు డిస్టలరీలు తెస్తే నేడు వాటిలో మద్యం పారిస్తున్నారు. రూ.10వేల కోట్ల ఆదాయం నుంచి రూ.30వేల కోట్లకు తీసుకురావడమేనా మద్యపాన నిషేధ మంటే? మందు బాబులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చు కోడమేనా మద్యపాన నిషేధం? టాంజానియాలోనే కాకుండా ప్రపంచ మంతా లిక్కర్‌స్కామ్ చేసి చిప్పకూడుతిన్న చరిత్ర వైఎస్ కుటుంబానిది.

కాదని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పగలరా? కేంద్రం ప్రత్యేక దృష్టిపెట్టి లిక్కర్ స్కామ్ లో ఎవరి పాత్ర ఏంటో నిగ్గు తేల్చాలని పంచుమర్తి అనురాధ డిమాండ్ చేశారు.

## జగన్ కుటుంబంపై ఆరోపణలకు తట్టుకోలే

# చంద్రబాబు కుటుంబంపై ఆరోపణలు

### మద్యం ద్వారా పెరిగిన జగన్‌రెడ్డి ఆదాయం • మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: జగన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేక మహిళలకు ఆదర్శంగా నిలిచిన భువనేశ్వరి, బ్రాహ్మణిలపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటల యథాతథంగా.... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, అతని సతీమణి వై.ఎస్. భారతి, ఎంపీ విజయసాయి రెడ్డి లకు ఢిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధాలున్నాయని దేశ వ్యాప్తంగా కోడై కూస్తోంది. వారిపై ఆరోపణలు వచ్చినందున సంబంధంలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఆరోపణలను తప్పుపట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయాలు దేశంలో ఎక్కడా జరిగి ఉండవు. జగన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్న అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి. తాడేపల్లి ప్యాలెస్ నుంచి స్క్రిప్ట్ రాసి వైసీపీ ఎమ్మెల్యేలతో, మహిళలతో మాట్లాడిస్తున్నాడు.

పోతుల సునీత తెలుగుదేశం చరిత్ర, విధానాలు తెలుసుకుని మాట్లాడాలి. ఆమె చంద్రబాబు నాయుడు దయ వల్ల రాజకీయాల్లోకి వచ్చారనే విషయం మరచి పోకూడదు. టిక్కెట్టుగా గెలవడానికి, ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావడానికి, ఓడిపోయినా రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి శాసనమండలి సభ్యురాలు కావడానికి కారణం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడే అని గుర్తుచేసుకోవాలి. గతంలో పోతుల సురేష్, పరిటాల రవీంద్ర, చమన్ అంటే ఎంతో విలువ ఇచ్చేవారు. నేడు స్వార్థ రాజకీయాలు, స్వప్రయోజనాల కోసం దిగజారి మాట్లాడటం బాధాకరం. రేపు ప్రజలలోకి వచ్చి మీ ముఖం చూపించుకోవాల్సి వుంటుంది. విజ్ఞతతో వ్యవహరించాలి. తాడేపల్లి ప్యాలెస్ లో రాసిచ్చిన స్క్రిప్ట్ పట్టుకుని ముందు, ముక్కు మొగం అని మాట్లాడి ప్రజలలో దిగజారి పోయారు. అసలు ఆడవారు మాట్లాడాల్సిన దానేనా? ఇది. జగన్ రెడ్డి చెప్పింది చేస్తే మీ పదవులు ఉంటాయని భావిస్తున్నారు.

నేడు మీకు పదవి ఇచ్చారంటే జగన్‌రెడ్డికి మీరు లొంగారా లేక మీరు జగన్‌రెడ్డి లొంగారా? లేదా అమ్ముడు పోయారా? మీ మనసాక్షిని మీరు ప్రశ్నించుకోవాలి. బలహీన వర్గంలో పుట్టిన మీరు ఆ వర్గానికి గౌరవం పెంచేలా ప్రవర్తించాలి. వైసీపీ స్వార్థ రాజకీయం కోసం మీచేత ఇలా మాట్లాడించారని తెలుస్తోంది.

హెరిటేజ్ సంస్థని నారా భువనేశ్వరి, బ్రాహ్మణి రాష్ట్రానికి తలమానికంగా నిలిపారు. గౌరవంగా నడిపిస్తూ, మహిళలకు ఏదైనా సాధ్యమేనని నిరూపించిన మహిళ భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్, క్యాన్సర్ ఆస్పత్రులను బ్రాహ్మణి నడిపిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో అనేక మందికి ప్రాణ భిక్ష పెడుతున్నారు. చంద్రబాబుపై అనేక ఆరోపణలు చేశారు. అధికారులని లోబర్చుకుని, అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. చంద్రబాబు నాయుడు ఎక్కడా తప్పు చేయని వ్యక్తి. పనికిరాని మద్యం బ్రాండ్లు మీరు పెట్టి బురద టీడీపీ, చంద్రబాబు నాయుడు మీద చల్లాలని చూస్తున్నారు.

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పేదోడి బల్లి పావు, విపరీతంగా సారా ఏరులై పారుతోంది. మీరు తెచ్చిన చెత్త మద్యం బ్రాండ్లని తాగలేక, ఖరీదైన మద్యాన్ని కొనలేక మద్యానికి బానిసైన వారు సారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. జగన్ రెడ్డి రాష్ట్రంలో లిక్కర్ స్కాం చేస్తున్నాడు కనుకే డిజిటల్ పేమెంట్ అందుబాటులో పెట్టడం లేదు. నేడు చిన్న బడ్డీ కొట్టుకు వెళ్లినా డిజిటల్ పేమెంట్ సేవలు అందుబాటులో ఉంటున్నాయి. గవర్నమెంటు వైన్ షాపులలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మిస్తున్న జగన్ రెడ్డి.




#### ప్రభుత్వ ఆదాయం తగ్గి,

## జగన్‌రెడ్డి ఆదాయం పెరిగింది

జగన్ రెడ్డి తీసుకున్న పాలసీ వల్ల మద్యం విక్రయాలు తగ్గాయి అని చెబుతున్నారు. అతను తీసుకున్న పాలసీ వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గింది, జగన్‌రెడ్డి ఖజానా ఆదాయం పెరిగింది. క్యాష్ పేమెంట్లు చేయించి తాడేపల్లి రాజప్రసాదానికి తరలిస్తున్నారు. దాని వల్ల లిక్కర్ అమ్మకం తగ్గినట్టు రికార్డులలో కనిపిస్తుంది. లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో పెరిగిందనేది వాస్తవం. అరబిందోకి మొత్తం లిక్కర్‌ని కట్టబెట్టారు. అదాన్ కి ఒక్క డిస్టలరీ కూడా లేదు. కానీ లిక్కర్ వ్యాపారం మొత్తం అదాన్ పేరు మీద నడుస్తోంది.

అదాన్ డిస్టలరీస్ రూ. 2 వేల కోట్లను ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌లో ఈఎండీ (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) లాగా కట్టారని సీబీఐ తేల్చింది. ఇదంతా విజయసాయి రెడ్డి, జగన్ రెడ్డి నడిపిస్తున్న మరో సూట్ కేస్ కంపెనీ. రాష్ట్రాన్ని లిక్కర్, అక్రమ మైనింగ్ లతో దోచుకోవడం చేస్తూ వనరులకి కన్నం పెడుతుందే భవిష్యత్తు తరాలు నాశనమైపోతాయి.

విజయసాయి రెడ్డి, జగతి పబ్లికేషన్ అధినేత జగన్ రెడ్డి సతీమణి భారతికి ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో సంబంధాలు ఉన్నాయని స్వయాన సీబీఐ చెబుతోంది. ఈ కేసులో ఆధారాలతో సహా దొరుకుతున్న వ్యక్తుల పేర్లు ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ అనే సంస్థను ఏకంగా సీబీఐ పేర్కొంది. విజయసాయిరెడ్డి అల్లుడు ట్రైడెంట్ సంస్థ డైరెక్టర్ పెనాక శరత్ చంద్రా రెడ్డి ఏకంగా తేలింది. అరబిందో కంపెనీకి చెందిన 17 కంపెనీలకు విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి, 12 కంపెనీలకు శరత్ చంద్రారెడ్డి డైరెక్టర్లు. ఇదంతా విజయసాయిరెడ్డి నడిపిస్తున్న లిక్కర్ వ్యాపారమే. ఢిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధంలేదని నిరూపించుకునే సాక్ష్యాలు మీ దగ్గర లేవు. అందువల్లే డైవర్ట్ పాలసీని అవలంబిస్తున్నారని కొల్లు రవీంద్ర దుయ్యబట్టారు.




అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పర్చూరి అశోక్ బాబు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, నేతలు కొత్త నాగేంద్రకుమార్, చప్పిడి రాజశేఖర్, హాసన్ బాషా, ఎస్సీ సెల్ అనిల్, తెలుగు రైతు పార్టీ, మైనార్టీ సెల్ హాస్పిన్, ఓటర్ రామకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువతను నమ్మించి మోసం చేసిన జగన్‌రెడ్డి

• శ్రీకాకుళంలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



శ్రీకాకుళం: వైసీపీ ప్రభుత్వం యువతను నమ్మించి మోసం చేసిందని ఎంపీ రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. యువత ఓట్లతో సీఎం కుర్చీపై కూర్చున్న దొంగ జగన్ అని మండిపడ్డారు. సోమవారం రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జగన్- జాబ్ ఎక్కడ అంశంపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ... నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. మూడున్నర ఏళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా తయారు చేశారని, వాలంటీర్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తాను అన్నారని.. అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా అంశాన్నే మరిచిపోయారని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీ దేవి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గౌతు శిరీష, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున ప్రతాప్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు శిరిభూషణరావు, బలగ వెంగలరావు, అనెపు రామకృష్ణ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్, నగర పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పి.ఎం జె బాబు, తెలుగుయువత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు

• ముందు చూపు, పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి



గుండ్లకమ్మ : గుండ్లకమ్మ ప్రాజెక్టులో కొట్టుకు పోయిన 3వ గేటుతో పాటు లీక్ అవుతున్న గేట్లను ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు పరిశీలించారు. గత ఐదు రోజులుగా ప్రాజెక్టులోని నీరంతా వృధాగా సముద్రం పాలు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు చూపు పర్యవేక్షణ లోపంవల్లే ఈ పరిస్థితికి కారణం అంటూ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు మరియు పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బి.యన్ విజయ్ కుమార్, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య, కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే స్వామి, మార్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి, కనిగిరి టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్, గూడూరి ఎరిక్షన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాక్షసపాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారు : తంగిరాల సౌమ్య



నందిగామ: రాక్షసపాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. సోమవారం వైసీపీ పార్టీ నుండి 13వ వార్డుకు చెందిన ముంగి వెంకటేశ్వర్లు, ముంగి వారి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ... జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మూడున్నర ఏళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. నందిగామలో ఎక్కడ చూసిన దందాలు, దౌర్జన్యాలతో పాటు చిరు వ్యాపారుల పైతం రోడ్డు మీద వ్యాపారం చేసుకొనే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి పేరిట అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకోవడం తప్ప చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం. పైగా అభివృద్ధి నిర్మాతలు అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి. నందిగామ అభివృద్ధిని ఏ గట్టును, గుట్టను, కొండను అడిగిన చెబుతాయి ఎంత దోచుకున్నారు. ఎంత దాచుకున్నారో అధికార పార్టీ నాయకుల ప్రతి విషయం మీ కమీషన్ల సాండ్,ల్యాండ్,వైన్,మైన్ మాఫియాలు మొత్తం నియోజకవర్గ ప్రజానీకం గమనిస్తూనే ఉన్నారని, వైసీపీ అంతిమ ఆట బొమ్మ తిరగబడే సమయం అతి కొద్ది రోజుల్లోనే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు పట్టెడన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యం

• కళ్యాణదుర్గంలో దిగ్విజయంగా నడుస్తున్న అన్నా క్యాంటీన్



కళ్యాణదుర్గం: పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వ్యాఖ్యానించారు. గతేడాది పార్టీ అధినేత చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రారంభించిన అన్నా క్యాంటీన్ ఇప్పటికి దిగ్విజయంగా నడుస్తుం దన్నారు. వివిధ గ్రామాల వ్యక్తిగత పనులపై పట్టణానికి వచ్చే ప్రజలకు అన్నా క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తక్కువ ఖర్చుతో కడుపు నిండా భోజనం చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం మారుతి చౌదరి, గరుడాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మణమూర్తి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, నారాయణపురం ఎర్రిస్వామి, యాటకల్లు గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం, గోళ్ల రాము, లోచులపల్లి బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో దాడి చేస్తే..

# నామమాత్రపు కేసులా?

విజయవాడ: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చెన్నుపాటి గాంధీపై దాడిలో పాల్గొన్న వారి నేరచరిత్రను తెలుగుదేశం విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విజయవాడ ఏసీపీకి వినతి పత్రం అందచేశారు. చెన్నుపాటి గాంధీపై దాడి కేసును నీరుగార్చేలా వ్యవహరిస్తున్నారంటూ తెలుగుదేశం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు... విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణాటాటాను కలిశారు. మారణాయుధా లతో దాడి చేస్తే హత్యాయత్నం కేసు న



మోదు చేయకుండా నామమాత్రపు కేసు లు పెట్టారని మండిపడ్డారు. ఐపి సి కొత్త చట్టం ప్రకారం జరిగిన దాడేనని రామ్మో హన్ అన్నారు. నిందితుల నేరచరిత ఆధా రంగా కఠిన సెక్షన్లు నమోదు చేయాలని తెలుగుదేశం నేతలు సీపీని కోరారు.

# జగన్ దృష్టిలో సిసలైన గురువులు



మైనింగ్ మాఫియా గురువు

**గాలి జనార్ధన్ రెడ్డి**



ఎర్ర చందనం, శాండ్ మాఫియా గురువు

**పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



దొంగ లెక్కలు, లిక్కర్ మాఫియా గురువు

**ఏ2 విజయసాయిరెడ్డి**



జె-ట్యాక్స్ వసూళ్ల గురువు

**వై.ఎస్.భారతి రెడ్డి**



భూ మాఫియా గురువు

**పి.రవీంద్రనాథ్ రెడ్డి**



సెటిల్మెంట్ల గురువు

**సజ్జల రామకృష్ణారెడ్డి**



దాడులు, దౌర్జన్యాల్లో గురువు

**పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**



బూతుల గురువు

**కొడాలి నాని**



అబద్ధాల గురువు

**బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**